క్లుప్తంగా

17న కలెక్టరేట్ల వద్ద ధర్నా

ఏలూరు (టూటౌన్): ఆర్బీకేలను సహకార సంఘాల్లో విలీనం చేసే విధంగా తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కోరుతూ రాష్ట్ర యూనియన్ పిలుపు మేరకు జిల్లా కలెక్టరేట్ కార్యాలయాల వద్ద ఈ నెల 17న ధర్నా నిర్వహించనున్నట్టు సహకార సంఘాల ఉద్యోగుల యూనియన్ జిల్లా అధ్యక్షుడు కేవీవీ సత్యనారాయణ తెలిపారు. స్థానిక నరసింహారావుపేటలోని సీఐటీయూ జిల్లా కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. సహకార సంఘాల్లోని 50 శాతం షేర్లను బయట వ్యక్తులకు, సంస్థలకు అమ్మే ప్రయత్నాన్ని విరమించుకోవాలని, చట్ట సవరణను రద్దు చేయాలని విజ్ఞప్తి చేశారు. సమావేశంలో యూనియన్ గౌరవ అధ్యక్షుడు డీఎన్వీడీ ప్రసాద్, రాష్ట్ర నాయకులు టి.గంగరాజు, జిల్లా కార్యదర్శి పి.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

ప్రచార భేరి పోస్టర్ విడుదల



పోస్టర్ విడుదల చేసిన నాయకులు

ఏలూరు (టూటౌన్): ఈ నెల 14 నుంచి 30వ తేదీ వరకు జిల్లా వ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్రలు నిర్వహించనున్నట్టు సీపీఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య తెలిపారు. స్థానిక ఆర్ఆర్‌పేట స్ఫూర్తి భవన్‌లో మంగళవారం ప్రచార భేరి వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత నియంతృత్వ విధానాలతో ప్రశ్నించే గొంతుకలు, పక్షాలపై ఉక్కు పాదం మోపుతుందని అన్నారు. విభజన హామీలయిన రాజధాని ఏర్పాటు పూర్తిగా విస్మరించిందని, పోలవరం ప్రాజెక్టు నిర్మాణంలో నిర్లక్ష్య వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. నిర్వాసితుల సమస్య అటకెక్కించారని, రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వకపోగా విశాఖ ఉక్కును కార్పొరేట్ శక్తులకు కారుచౌకగా కట్టబెడుతుందని ధ్వజమెత్తారు. సీపీఎం జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడుతూ సీపీఐ, సీపీఎం ఆధ్వర్యంలో పట్టణ ప్రాంతాల్లో పాదయాత్రలు, పల్లెల్లో ఆటో యాత్రలు నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు, నాయకులు పుప్పాల కన్నబాబు, మావూరి విజయ, జి.స్వాతి, పల్లెం కిషోర్, కె.శ్రీనివాస్, మానుకొండ జీవరత్నం, పి.చంటి తదితరులు పాల్గొన్నారు.

ట్రస్ట్ బోర్డు నియామకానికి దరఖాస్తుల ఆహ్వానం

ఏలూరు (ఆర్ఆర్‌పేట): స్థానిక కొత్తపేట నూకాలమ్మవారి ఆలయానికి నూతన ట్రస్ట్ బోర్డు నియామకానికి సభ్యుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు దేవదాయ శాఖ జిల్లా అధికారి సీహెచ్ రంగారావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ట్రస్ట్‌బోర్డులో ఏడుగురు సభ్యులకు అవకాశం ఉంటుందని, అర్హులు 15 రోజుల్లో తమ దరఖాస్తులను ఏలూరులోని జిల్లా దేవదాయ శాఖాధికారి కార్యాలయంలో అందజేయాలని కోరారు.

నేటి నుంచి నాగాశ్వని అమ్మవారి ఉత్సవాలు

దెందులూరు : గాలాయగూడెంలో నాగాశ్వని అమ్మవారి ఉత్సవాలు బుధవారం నుంచి శుక్రవారం వరకు నిర్వహిస్తున్నట్లు నాగాశ్వని పేరంటాలమ్మ తల్లి ఉత్సవ కమిటీ చైర్మన్ పూజారి అన్నవరం మంగళవారం తెలిపారు. ఆలయ కమిటీ సభ్యులు పూజారి శ్రీనివాసరావు, ఏనుగు శివరామకృష్ణ, పెద్దిశెట్టి నాని, కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు ఈ ఉత్సవాలు జరుగుతాయన్నారు. కమిటీ సభ్యులు అన్నే మహంకాళి, పూజారి రాంబాబు, గంటా సుబ్బారావు న్నారు.

అన్నసమారాధన

పెదపాడు : శ్రీరామనవమి ఉత్సవాల ముగింపు పురస్కరించుకుని మండలంలోని తాళ్లగూడెం గ్రామంలో దాతల సహకారంతో మంగళవారం అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారామలకు ఉదయం ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

చెరువులకు నీరు విడుదల



కృష్ణా కెనాల్‌కు విడుదలయిన నీరు



మాదేపల్లి చెరువులో నింపిన నీరు



చాటపర్రులో ఫిల్టర్‌బెడ్లను పరిశీలిస్తున్న ఎంపీపీ శ్రీనివాసరాజు

- తాగునీటి ఎద్దడి నివారణ చర్యలు
- మహేశ్వరపురం వద్ద ఫిల్టర్‌బెడ్లకు టెండర్లు

ఏలూరు రూరల్: వేసవి కాలంలో తాగునీటి ఎద్దడి నివారణకు అధికారులు చర్యలు చేపట్టారు. రెండు రోజుల క్రితం ఇరిగేషన్ అధికారులు కృష్ణా కెనాల్ నుంచి నీరు విడుదల చేశారు. ఈ నీరు గ్రామాల్లోని తాగునీటి చెరువుల్లో నింపాలని ఇన్‌చార్జి ఎంపీడీఓ ఎం.సరళకుమారి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీకాంత్ కార్యదర్శులను ఆదేశించారు.

30 వేల జనాభా.. 14 చెరువులు

ఏలూరు మండలంలో సుమారు 30 వేల మంది ప్రజలకు 14 చెరువుల ద్వారా శుద్ధిచేసిన నీరు అందిస్తున్నారు. ఏలూరు పాండురంగా థియేటర్ వద్ద జాలిపూడి పంట కాలువ నుంచి మాదేపల్లి, జాలిపూడి, మెరక కాట్లంపూడి, పల్లం కాట్లంపూడి, శ్రీపర్రు, మానూరు చెరువుల్లో నీరు నింపుతున్నారు. చాటపర్రు జనార్ధనస్వామి చెరువు నుంచి చాటపర్రు, తిమ్మారావుగూడెం, కోటేశ్వరదుర్గాపురం గ్రామాల్లో చెరువుల్లోకి నీటిని మళ్లిస్తున్నారు. ఇప్పటికే గోదావరి నీటితో మొండికోడు రిజర్వాయర్ నింపేందుకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు చర్యలు చేపట్టారు. ఈ రిజర్వాయర్ ద్వారా గుడివాకలంక, కొక్కిరాయిలంక, ప్రత్తికోళ్లలంక, కోటేశ్వరదుర్గాపురం, పెదయాగనమిల్లి, కోమటిలంక, పైడిచింతపాడు గ్రామాల ప్రజలకు తాగునీరు సరఫరా చేస్తున్నారు.

ఫిల్టర్‌బెడ్లకు మరమ్మతులు

ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాలన్న ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు ఫిల్టర్‌బెడ్లకు మరమ్మతులు చేయిస్తున్నారు. ఈ మేరకు రూ.22.25 లక్షలతో ప్రణాళిక రూపొందించారు. ఇప్పటికే జిల్లా పరిషత్ నిధులు రూ.6.80 లక్షలతో జాలిపూడిలో రెండు ఫిల్టర్లకు మరమ్మతులు పూర్తి చేశారు. రూ.6 లక్షల మండల పరిషత్ నిధుల నుంచి మాదేపల్లిలో మరో రెండు ఫిల్టర్ బెడ్లకు మరమ్మతులు చేశారు. చాటపర్రులో రెండు ఎంఎల్‌టీ ఆర్ఎస్ఎఫ్ (రాపిడ్ సాండ్ ఫిల్టర్) కొత్తగా ఏర్పాటుచేశారు. మంగళవారం చాటపర్రు సర్పంచ్ గుడిపూడి రఘుతో కలిసి ఎంపీపీ పెన్మత్స శ్రీనివాసరాజు ఫిల్టర్ బెడ్లను పరిశీలించారు. మరమ్మతులు చేయాలని అధికారులను ఆదేశించారు.

ముందస్తు చర్యలు

వేసవిలో తాగునీటి సమస్య తలెత్తకుండా ముందుగా చాటపర్రు, జాలిపూడి, మాదేపల్లి చెరువులను నీటితో నింపుతున్నాం. వీటి తర్వాత ఇతర గ్రామాల్లో చెరువులు నింపుతాం. ఇప్పటికే ప్రభుత్వం విడుదల చేసిన నిధులతో నాలుగు ఫిల్టర్‌బెడ్లు అభివృద్ధి చేశాం. ఇవి బాగా పనిచేస్తున్నాయి. చాటపర్రులో రాపిడ్ సాండ్ ఫిల్టర్ కొత్తగా ఏర్పాటుచేశారు. మహేశ్వరపురం వద్ద రూ.9.45 లక్షలతో చేపట్టిన ఫిల్టర్‌బెడ్లకు టెండర్లు పిలిచాం.

– శ్రీకాంత్, ఏఈ, ఆర్‌డబ్ల్యూఎస్

కార్యకర్తల పోరాట ఫలితమే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం



విగ్రహ ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న నాని

పెదపాడు : కార్యకర్తల పోరాట ఫలితమే వైఎస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వమని వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు ఆళ్ల నాని అన్నారు. కొక్కిరపాడు గ్రామంలో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి, ఎంపీ కోటగిరి శ్రీధర్‌లతో కలిసి రామకృష్ణారెడ్డి అందించిన వైఎస్సార్ విగ్రహాన్ని మంగళవారం ఆయన ఆవిష్కరించి మాట్లాడారు. నాలుగేళ్ల తర్వాత విగ్రహావిష్కరణ కార్యక్రమంలో పెద్ద ఎత్తున హాజరయ్యారంటేనే పేదలకు పథకాలు ఎంత చేరువయ్యాయో అర్థమవుతోందన్నారు. జగనన్నే మా భవిష్యత్ కార్యక్రమంలో ప్రజలే స్వచ్ఛందగా భాగస్వాములు అవుతున్నట్టు చెప్పారు. వైఎస్సార్‌సీపీ హయాంలో పథకాల లబ్ధి నేరుగా అర్హుల ఖాతాల్లో జమ చేస్తున్న ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందన్నారు. కుల, మత, రాజకీయాలకు అతీతంగా పారదర్శకంగా పాలన అందిస్తోంది సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మాత్రమే అని కొనియాడారు. ప్రజా సమస్యలు తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషిచేస్తామని చెబుతుంటే ప్రతిపక్షాలు దుష్ప్రచారాలు చేస్తున్నాయని ఆరోపించారు. పేదల అభ్యున్నతికి దివంగత సీఎం డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి రెండు అడుగులు ముందుకు వేస్తే నేటి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి 10 అడుగులు ముందుకు వేస్తున్నారని అన్నారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి మాట్లాడుతూ రాజన్న విగ్రహావిష్కరణతో కలపర్రు కొక్కిరపాడు గ్రామంలో పండుగ వాతావరణ ఏర్పడిందన్నారు. గ్రామంలో అందరి సమస్యలు తెలుసుకుంటున్నామని, ఎవరికి ఏ ఇబ్బంది వచ్చినా పరిష్కారికి కృషి చేస్తామన్నారు. కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ అప్పన ప్రసాద్, జెడ్పీటీసీ ఘంటా పద్మశ్రీప్రసాదరావు, ఎంపీపీ బత్తుల రత్నకుమారి ఏసురాజు, నర్సాపురం పార్లమెంట్ నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, జిల్లా రైతు విభాగం అధ్యక్షుడు ఆళ్ల సతీష్ చౌదరి, ఇంద్రకీలాద్రి ట్రస్టుబోర్డు మెంబరు తొత్తడి వేదకుమారి కృష్ణ, దెందులూరు జెడ్పీటీసీ నిట్టా లీలానవ కాంతం, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, రాష్ట్ర హస్తకళల కార్పొరేషన్ డైరెక్టరు ముదుగురు సూర్యనారాయణ, డివిజన్ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు కత్తుల రవికుమార్, సర్పంచ్‌లు మరీదు రెడ్డియ్య, వత్రపు విష్ణుతులసి కోటిరెడి పాల్గొన్నారు.

ఏలూరులో గడపగడపకు సంక్షేమం

- 87వ రోజు 30వ డివిజన్‌లో ఇంటింటా పాదయాత్ర
- ఎమ్మెల్యే ఆళ్ల నాని



30వ డివిజన్‌లో అమ్మఒడి పథకం అందుతుందా అని ఆరా తీస్తున్న ఎమ్మెల్యే నాని

ఏలూరు టౌన్: రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి గడపలోనూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన అందిస్తూ తనదైన ముద్ర వేసుకుంటున్నారని ఎమ్మెల్యే ఆళ్ల నాని అన్నారు. 87వ రోజు మంగళవారం ఏలూరు నగరంలోని 30వ డివిజన్‌లో ఆయన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్పొరేటర్ పప్పు ఉమామహేశ్వరరావు, వైఎస్సార్‌సీపీ విద్యార్థి నాయకుడు వైఎస్‌వీ శివరావు ఆధ్వర్యంలో ఇంటింటికి పాదయాత్రగా వెళ్లి సంక్షేమ పథకాలపై ఆరా తీశారు. వైఎస్సార్‌సీపీ హయాంలో ఏమేరకు లబ్ధి చేకూరిందో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. సాంకేతిక లోపంతో ఎవరికైనా పథకాలు అందకపోతే వాటిని పరిష్కరించి ప్రతి లబ్ధిదారుడికీ సంక్షేమ లబ్ధి అందించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. డివిజన్‌లో పర్యటిస్తూ అమ్మఒడి అందిందా తల్లీ... పింఛన్ సకాలంలో అందిస్తున్నారా అంటూ అవ్వా తాతలను, చిన్నారులను ఆప్యాయంగా దగ్గరకు తీసుకుని మంచిగా చదువుకోవాలంటూ వారిని ఆశీర్వదించారు.

ప్రజల హృదయాల్లో సీఎం జగన్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే నాని మాట్లాడుతూ రాష్ట్రంలో గతంలో ఎన్నడూ లేని విధంగా సంక్షేమ పాలన చేస్తూ ప్రజల హృదయాల్లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిలిచారని తెలిపారు. సీఎం జగన్ పట్ల ప్రజల్లో విశ్వాసాన్ని చూసి టీడీపీ, చంద్రబాబు ఓర్వలేక అసత్య ప్రచారాలతో ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నిస్తున్నారని, వారి దుష్టపన్నాగాలు ఫలించవని నాని అన్నారు. ఏలూరు నియోజకవర్గంలో ప్రతి పేదవానికీ మేలు చేయాలనే ఆకాంక్షతో పనిచేస్తున్నామని, ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందించడమే తమకు ఉన్న ధ్యేయమని స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఇడా చైర్‌పర్సన్ మధ్యాహ్నపు ఈశ్వరి, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, ఏఎంసీ చైర్మన్ నెరుసు చిరంజీవి, వైస్ చైర్మన్ కంచెన రామకృష్ణ, ఏఎంసీ మాజీ చైర్మన్ మంచెం మైబాబు, పార్టీ నగర అధ్యక్షుడు బొద్దాని శ్రీనివాస్, సీనియర్ నాయకులు మధ్యాహ్నపు బలరాం, బండారు కిరణ్‌కుమార్, కార్పొరేటర్లు నున్నా స్వాతి శ్రీదేవి, జిజ్జువరపు విజయనిర్మల, దేవరకొండ శ్రీనివాస్, లీగల్ సెల్ నాయకులు దొంగా రామాంజనేయులు, ఆచంట వెంకటేశ్వరరావు, ప్రత్తిపాటి తంబి, రేఖపల్లి నారాయణ, తోట శివ, పిట్టా ధనుంజయ్, యల్లపు మోజెస్, బండ్లమూడి సునీల్, నగర కమిషనర్ సంక్రాంతి వెంకటకృష్ణ, ఎంహెచ్ఓ డాక్టర్‌మాలతీ, పీఓ కృష్ణమూర్తి, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు ఉన్నారు.

కోలాహలంగా 'జగనన్నే మా భవిష్యత్తు'



9వ డివిజన్‌లో గోడకు స్టిక్కర్ అతికిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాస్, సదానందం



42వ డివిజన్‌లో ప్రజాభిప్రాయం తెలుసుకుంటున్న కార్పొరేటర్ సత్యవతి, గృహసారథులు



జగనన్న స్టిక్కర్‌కు హారతి ఇస్తున్న మహిళలు, చిత్రంలో డిప్యూటీ మేయర్ శ్రీనివాస్

- ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులతో మమేకం
- సంక్షేమ ఫలాలపై హర్షం

ఏలూరు టౌన్: ఏలూరు నియోజకవర్గంలో జగనన్నే మా భవిష్యత్తు కార్యక్రమం జోరుగా సాగుతోంది. ఎమ్మెల్యే ఆళ్ల నాని నాయకత్వంలో నగరంలోని మేయర్ షేక్ నూర్జహాన్, డిప్యూటీ మేయర్లు గుడిదేశి శ్రీనివాస్, నూకపెయ్యి సుధీర్‌బాబు, కార్పొరేటర్లు ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగనన్న అనే కార్యక్రమాన్ని ఇంటింటికి తీసుకెళుతున్నారు. సచివాలయ కన్వీనర్లు, గృహసారథులు లబ్ధిదారుల ఇళ్లకెళ్లి ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో సంక్షేమ పథకాలు ఏ విధంగా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయం నుంచి పంపిన కరపత్రాలను లబ్ధిదారులకు అందించడంతో పాటు గృహ యజమానుల అనుమతితో వారి ఇళ్లకు సీఎం జగన్ చిత్రపట స్టిక్కర్లను అతికించి సీఎం జగన్‌కు మద్దతు తెలిపేలా అవగాహన కల్పిస్తున్నారు. 35వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ గుడిదేశి శ్రీనివాస్, 22వ డివిజన్‌లో డిప్యూటీ మేయర్ నూకపెయ్యి సుధీర్‌బాబు, 9వ డివిజన్‌లో కార్పొరేటర్ సబ్బన శ్రీనివాస్, 42వ డివిజన్‌లో కార్పొరేటర్ అర్జి సత్యవతి, గృహసారథి అర్జి నాగేశ్వరరావు, 49వ డివిజన్‌లో కార్పొరేటర్ దేవరకొండ శ్రీనివాస్, 16వ డివిజన్‌లో కార్పొరేటర్ జిజ్జువరపు విజయనిర్మల, 18వ డివిజన్‌లో కార్పొరేటర్ ఇనపనూరి కేదారేశ్వరి, 46వ డివిజన్‌లో కార్పొరేటర్ అయేషా సుల్తానా, ముస్లిం మైనార్టీ నాయకులు రియాజ్ అలీఖాన్ ఆధ్వర్యంలో మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమం నిర్వహించారు. 9వ డివిజన్‌లో జోన్-1 ఇన్‌చార్జి మోటమర్రి సదానందం పాల్గొన్నారు.

గ్రామాల్లో మా నమ్మకం నువ్వే జగన్

ఏలూరు రూరల్: మా నమ్మకం నువ్వే జగన్ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఏలూరు మండలం తిమ్మారావుగూడెం, మానూరు గ్రామాల్లో వైఎస్సార్‌సీపీ శ్రేణులు పర్యటించారు. ఎంపీపీ పెన్మత్స శ్రీనివాసరాజు, పార్టీ మండల అధ్యక్షుడు తేరా ఆనంద్, గృహసారథుల మండల కన్వీనర్ గుర్రం శివ, బాపనయ్యతో పాటు చాటపర్రు సర్పంచ్ గుడిపూడి రఘు, బోడిగడ్డ శ్రీను, పరుశురాం తదితరులు ఇంటింటికీ వెళ్లి పార్టీ కరపత్రాలు పంపిణీ చేశారు. 13వ డివిజన్ కార్పొరేటర్ నిరికొండ అన్నపూర్ణ, వైఎస్సార్‌సీపీ యూత్ ప్రసిడెంట్ నిరుకొండ నరేంద్ర ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మంచెం మైబాబు, గృహసారథుల జోన్‌వన్ ఇన్‌చార్జి మట్టపర్తి సదానంద్, ఏఎంసీ డైరెక్టర్ యుగంధర్, ప్రసాద్, మాలిక్‌బాజీ, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



22వ డివిజన్‌లో లబ్ధిదారులకు కరపత్రాలను అందిస్తున్న డిప్యూటీ మేయర్ సుధీర్‌బాబు



46వ డివిజన్‌లో కరపత్రం అందిస్తున్న ముస్లిం మైనార్టీ నాయకులు అలీఖాన్



తిమ్మారావుగూడెంలో ప్రచారం చేస్తున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

మహోదార్శనికుడు జ్యోతిబా పూలే



నివాళులర్పిస్తున్న యూటీఎఫ్ నాయకులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): దాదాపు రెండు శతాబ్దాల క్రితమే నాటి సమాజంలో ఉన్న సామాజిక అంతరాలను అధిగమించడానికి విశేష కృషి చేసిన మహోదార్శనికుడు మహాత్మ జ్యోతిబాపూలే అని ఎమ్మెల్సీ షేక్ సాబ్జి అన్నారు. జ్యోతిబాపూలే జయంతి సందర్భంగా మంగళవారం స్థానిక యూటీఎఫ్ ఏలూరు జిల్లా కార్యాలయంలో ఆయన జ్యోతిబాపూలే చిత్రపటానికి పూలమాల వేసి మాట్లాడారు. జ్యోతిబాపూలే ఆశించిన సమసమాజ స్థాపనకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఏలూరు జిల్లా అధ్యక్షుడు ఆర్.రవికుమార్ మాట్లాడుతూ జ్యోతిబాపూలే ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. ప్రధాన కార్యదర్శి పీవీ నరసింహారావు మాట్లాడుతూ జిల్లాలో యూటీఎఫ్ సామాజిక అంతరాల నివారణకు కృషి చేస్తోందని చెప్పారు. రాష్ట్ర కార్యదర్శి బి.సుభాషిణి మాట్లాడుతూ పూలే ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. జిల్లా కోశాధికారి షేక్ ముస్తఫాలీ, కార్యదర్శులు ఎస్.సుధారాణి, ఈ.శివశంకర్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వి.కనకదుర్గ ఏలూరు డివిజన్ శాఖల ప్రధాన నాయకత్వం కార్యక్రమంలో పాల్గొని పూలేకు నివాళులర్పించారు.

ఘనంగా జ్యోతిబా పూలే జయంతి

ఏలూరు (టూటౌన్): మహాత్మా జ్యోతిబా పూలే జయంతి కార్యక్రమాలను ఏలూరు నగరంలోని ఘనంగా నిర్వహించారు. నరసింహారావుపేటలోని ఆల్ ఇండియా అంబేడ్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యాలయంలో పూలే చిత్రపటానికి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి డాక్టర్ మెండెం సంతోష్ కుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. సత్యశోధక్ సమాజ్ సంస్థను స్థాపించి సంఘంలో జరిగే అన్యాయాలపై పోరాటాలు చేసి మానవ హక్కులు ప్రసాదించిన మానవతా మూర్తి జ్యోతిబా పూలే అని కొనియాడారు. ఏపీ ఎన్జీవోస్ నాయకులు డి.శాంతి, బి.భారత, డీబీఆర్ఎస్ నాయకురాలు గోసాల ఝాన్సీ, దళిత మహాసభ రాష్ట్ర ప్రచార కార్యదర్శి కొరబండి బాబూరావు, పల్లా యేసేబు, గారపాటి నాగేశ్వరరావు, పి.కిరణ్, పి.దినేష్ తదితరులు పాల్గొన్నారు.

సీపీఎం కార్యాలయంలో..

పవరుపేటలోని సీపీఎం జిల్లా కార్యాలయంలో పార్టీ ఏలూరు నగర కార్యదర్శి పి.కిషోర్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి ఎ.రవి మాట్లాడారు. పూలే సామాజిక తత్వవేత్తగా, ఉద్యమకారుడిగానే కాకుండా, కుల వివక్షతకు వ్యతిరేకంగా తుది శ్వాస వరకూ పోరాడారని కొనియాడారు. సామాజిక ప్రజాస్వామ్యం సాధించటం భారత దేశంలో ముఖ్యమైన సందేశాన్ని అందించిన పూలే తన గురువు అని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రకటించుకోవడాన్ని రవి గుర్తు చేశారు. గుడిపాటి నరసింహారావు, బి.సోమయ్య, పీవీ రామకృష్ణ, ఎస్ మహంకాళి, వి.సాయిబాబు, కట్టా సత్యనారాయణ, మంచెల్ల ఇస్సాకు తదితరులు పాల్గొన్నారు.

బీఎస్ఎస్ ఆధ్వర్యంలో...

బహుజన సేన సమితి ఆధ్వర్యంలో జిల్లాపరిషత్ కూడలిలోని పూలే దంపతుల విగ్రహాలకు పూలదండలు వేసి నివాళులర్పించారు. బీఎస్ఎస్ అధ్యక్షుడు జిజ్జువరపు రవిప్రకాష్ పూలే సేవలను కొనియాడారు. షేక్ సయ్యద్ బాజీ, రాజేశ్వరరావు, రావూరి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రిజర్వేషన్ల సాధన పోరాట వేదిక ఆధ్వర్యంలో..

ఆర్ఆర్‌పేటలోని బీసీ సబ్ ప్లాన్, ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన పోరాట వేదిక జిల్లా కార్యాలయంలో పూలే చిత్రపటానికి సుందరయ్య గ్రంథాలయ నిర్వాహకులు కంది విశ్వనాథం, నాయీ బ్రాహ్మణ సేవా సంఘం ఏలూరు నాయకులు వి.కిషోర్‌లు పూలమాలలు వేసి నివాళులర్పించారు. పోరాట వేదిక జిల్లా కన్వీనర్ పిచ్చుక ఆదిశేషు మాట్లాడారు. కెళ్ల కన్నబాబు, కోడూరు సత్యనారాయణ, హరిప్రియ, మీసాల రామారావు, రాళ్ల సత్యనారాయన, కొప్పెర్ల దావీదు, చౌటుపల్లి రాజు, మహిళా జేఏసీ నాయకురాలు గుత్తుల త్రిపుర సుందరి, దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్టీసీ సమాచారం

ఏలూరు ఆర్టీసీ డిపో నుంచి దూరప్రాంతాలకు వెళ్లే బస్సుల సమయాలు, రిజర్వేషన్ వివరాలు

ఏసీ బస్సులు..

బస్సు రూటు	సమయం	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా విజయవాడ (ఇంద్ర)	21.00	37
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా ఖమ్మం (ఇంద్ర)	21.00	35
ఏలూరు – బీహెచ్ఈఎల్ (అమరావతి)	22.00	41
ఏలూరు – తిరుపతి(ఇంద్ర)	19.00	37

సూపర్ లగ్జరీ

బస్సు రూటు	సమయం	సర్వీస్ నంబర్	అందుబాటులో ఉన్న సీట్లు
ఏలూరు –బీహెచ్ఈఎల్	21.45	4820	19
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా కే.కోట	19.30	4796	30
ఏలూరు –బీహెచ్ఈఎల్ వయా రామచంద్రపురం	19.45	4798	23
ఏలూరు –జీడిమెట్ల వయా ఖమ్మం	20.15	4804	18
ఏలూరు –ఈసీఐఎల్	22.30	4814	23
ఏలూరు – బీహెచ్ఈఎల్	22.15	34820	33
ఏలూరు –బీహెచ్ఈఎల్	09.00	4794	33
ఏలూరు – విశాఖపట్నం	12.00	4840	34
ఏలూరు –విశాఖపట్నం	22.00	4838	34
ఏలూరు –తిరుపతి	16.00	4830	33

జూనియర్ కళాశాలపై ఫిర్యాదు



ప్రాంతీయ పర్యవేక్షణాధికారికి వినతిపత్రం అందిస్తున్న నాయకులు

ఏలూరు (ఆర్ఆర్‌పేట): వేసవి సెలవుల్లో తరగతులు నిర్వహిస్తోన్న ప్రైవేట్, కార్పొరేట్ జూనియర్ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని పీడీఎస్‌యూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు మంగళవారం ఇంటర్మీడియట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి కె.చంద్రశేఖర బాబును ఆయన కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఇంటర్ పరీక్షలు పూర్తయి 10 రోజులు కూడా కాకుండానే ఇంటర్మీడియట్ బోర్డు ఆదేశాలకు విరుద్ధంగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో ఉదయం నుంచి సాయంత్రం వరకు తరగతులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఇంటర్ రెండో సంవత్సరం క్లాసులు ఇప్పటికే ప్రారంభించారని, క్లాసులకి రాని విద్యార్థులను జూన్ నుంచి మొదలయ్యే క్లాసులకు అనుమతించబోమని తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారని ఆరోపించారు. రెండో సంవత్సరం పూర్తయిన విద్యార్థులకు ఎంసెట్ కోచింగ్ పేరుతో క్లాసులు నిర్వహిస్తూ అదనపు ఫీజు వసూలు చేస్తున్నారని తెలిపారు. సెలవుల్లో క్లాసులు నిర్వహిస్తోన్న ప్రైవేట్, కార్పొరేట్ యాజమాన్యాలపై చర్యలు తీసుకొని పక్షంలో ఆయా కళాశాలల వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ జిల్లా అధ్యక్షుడు కాకినాని, ఏలూరు నగర అధ్యక్షుడు ఎం.క్రాంతి, కమిటీ సభ్యుడు దుర్గాప్రసాద్, ఉపాధ్యక్షుడు సీహెచ్ యశ్వంత్, కమిటీ సభ్యుడు టి.యుగేంధర్, డిగ్రీ కాలేజీ కమిటీ నాయకులు డి.సునీల్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి క్రైస్తవ బోర్డును ఏర్పాటు చేయాలి

దెందులూరు : రాష్ట్ర స్థాయిలో క్రైస్తవుల్లో అన్ని డినామినేషన్లకు సంబంధించి సమస్యల పరిష్కారం, అభివృద్ధి, భద్రత, భవిష్యత్తు కోసం రాష్ట్ర స్థాయి క్రైస్తవ అడ్వయిజరీ బోర్డును ఏర్పాటు చేయాలని పాస్టర్ల ఫెలోషిప్ పౌండర్ ప్రెసిడెంట్ డాక్టర్ మాదాసు ఫిలిప్ అన్నారు. మంగళవారం దెందులూరు ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని సంఘాలకు సంబంధించి క్రైస్తవులకు ఉన్న సమస్యలు, రాష్ట్ర పాలకులకు తెలియడానికి తద్వారా పరిష్కారం అభివృద్ధి నిమిత్తం అడ్వయిజరీ బోర్డు అవసరమన్నారు. జనాభా ప్రతిపాదికన చట్ట సభల్లో క్రైస్తవులకే కోటా షన్ భాగస్వామ్యం కల్పించాలన్నారు. ప్రతి మండలానికి క్రైస్తవ కమ్యూనిటీ హాలు, శ్మశానానికి ప్రత్యేక స్థలం, ఫ్రీజర్ బాక్సులు, అంబులెన్స్‌లు ఏర్పాటు చేయాలన్నారు.